క్లుప్తంగా

కొత్త రుణాలు మంజూరు చేయాలి



మహబూబాబాద్: పంట రుణాలను రద్దు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జి.రాజన్న డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని ఇండియన్ బ్యాంక్, ఎస్‌బీఐ బ్యాంక్‌ల ఎదుట రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రాజన్న మాట్లాడుతూ.. ఖరీఫ్ సాగు ప్రారంభమైనందున పెట్టుబడిని దృష్టిలో పెట్టుకుని రుణాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, జోగియా, వెంకన్న, ఎల్లయ్య, దేవేందర్, లక్ష్మయ్య, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు

చెక్‌డ్యాం పనులు పూర్తి చేయాలని వినతి

దంతాలపల్లి: మండలంలోని వేములపల్లి, రేపోణి గ్రామాల ప్రజలకు తాగునీరు, సాగునీరు కోసం రెండు గ్రామాల మధ్య పాలేరు వాగుపై నిర్మించిన చెక్‌డ్యాం పనులను త్వరగా పూర్తిచేయాలని రైతులు బుధవారం ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రైతులు లింగరెడ్డి, కృష్ణయ్య, లింగయ్య పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి ముగ్గురికి గాయాలు

కేసముద్రం: బైక్ అదుపుతప్పి రోడ్డుపక్కనున్న గుంతల్లోకి దూసుకెళ్లడంతో ముగ్గురు వ్యక్తులకు తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని బోడమంచ్యాతండా జీపీ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన కార్మికులు అమిత్‌కుమార్, సంజయ్‌కుమార్, బిట్టుకుమార్‌లు కలిసి బైక్‌పై కేసముద్రం నుంచి మహబూబాబాద్ వైపునకు వెళ్తున్నారు. ఈక్రమంలో బోడమంచ్యాతండా జీపీ సమీపంలో గల మలుపు వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కనున్న గుంతల్లోకి దూసుకెళ్లింది. దీంతో ముగ్గురికి తలకు, కాళ్లు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే వారిని మానుకోట జిల్లా ఆసుపత్రికి తరలించారు.

మిడిల్ పోల్స్ ఏర్పాటు

నెల్లికుదురు: విద్యుత్ ప్రమాదాల నివారణకు వేలాడుతున్న విద్యుత్ తీగలవద్ద మిడిల్ పోల్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీ పాపిరెడ్డి, ఏఈ భార్గవి తెలిపారు. బుధవారం మండలంలోని మునిగలవీడు సెక్షన్‌లో వ్యవసాయ పొలాలవద్ద వేలాడుతున్న విద్యుత్ తీగలకు మిడిల్ పోల్స్‌లను ఏర్పాటు చేసే పనులను ప్రారంభించామన్నారు. చిన్నముప్పారం పరిధిలో మిడిల్ పోల్స్‌లకు ఎస్టిమేషన్ వేశామని పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

అందని యూనిఫాం

మహబూబాబాద్ రూరల్: వేసవి సెలవుల అనంతరం తిరిగి పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో మొదటి రోజైన బుధవారం మండలంలోని ఒక పాఠశాలలో యూనిఫాం జాడలేకపోగా మరొక పాఠశాలలో సగం మంది విద్యార్థులకే ఇచ్చారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని వెంకటేశ్వర బజారులో పురుషోత్తం అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 8.50క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ బుధవారం తెలిపారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



మరిపెడ రూరల్: మరిపెడ మండలం అబ్బాయిపాలెం శివారు అగస్తేశ్వర గుట్ట సమీపంలోని వ్యవసాయ భూముల్లో కిందకు వంగి ప్రమాదకరంగా ఉన్న లెవన్ కేవీ విద్యుత్ స్తంభాన్ని తక్షణమే పైకి లేపాలని బాధిత రైతులు బుధవారం డిమాండ్ చేశారు. ఈ మేరకు వంగిన స్తంభం వద్ద బాధిత వ్యవసాయ భూముల రైతులు ఆందోళనకు దిగారు. రైతులు ఎడెల్లి వెంకన్న, రావుల వెంకట్‌రెడ్డి, బాలయ్య, రాజుల ఉప్పలయ్య, అవిలేను, నాగరాజు, ఉపేందర్ పాల్గొన్నారు.

పరామర్శ

మరిపెడ రూరల్: మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గండి బాబు ఇటీవల మృతి చెందాడు. బుధవారం ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రభుత్వ బడుల్లో మెరుగైన బోధన

- పాఠశాలల పునఃప్రారంభం
- విద్యార్థులకు ఘన స్వాగతం పలికిన ఉపాధ్యాయులు
- యూనిఫాం, పాఠ్యపుస్తకాల పంపిణీ

మహబూబాబాద్ రూరల్: వేసవి సెలవుల అనంతరం బుధవారం తిరిగి పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో మండలంలోని వేమునూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఆకర్షణీయమైన రంగులతో స్వాగత తోరణం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పూల గుచ్ఛాలతో ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చీకటి ఉపేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గుగులోత్ కవిత, ఉపాధ్యాయులు సీహెచ్ స్వామినాథ్ బాబు పాల్గొన్నారు. మాధవాపురం జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం సంకా బద్రినారాయణ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. పట్టణంలోని శ్రీరాంనగర్ బీసీకాలనీలోని ప్రభుత్వ పాఠశాలకు విచ్చేసిన విద్యార్థులకు కాంగ్రెస్ జిల్లా నాయకుడు శంతన్ రామరాజు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానం పలికి, మిఠాయిలు పంచారు.

గూడూరు: మండలంలో కొన్ని పాఠశాలలకు మొదటి రోజు విద్యార్థులు డుమ్మా కొట్టారు. విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అందజేశారు. అదే విధంగా మండలంలోని పాటిమీదిగూడెం పాఠశాల హెచ్‌ఎం గోపినాథ్ విద్యార్థులకు స్వాగతం పలికారు.

నెల్లికుదురు: సంప్రదాయ బద్ధంగా పాఠశాల గేట్లకు మామిడి తోరణాలు కట్టి, బ్యాండు మేళాలు మంగళ హారతితో స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. హెచ్‌ఎం రవి, పాఠశాల కమిటీ చైర్మన్ మమత పాల్గొన్నారు.

కురవి: సీరోలు, కురవి మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు విద్యార్థుల హాజరుశాతం తక్కువగా నమోదు అయింది. పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేశారు.

డోర్నకల్: డోర్నకల్ ఎంపీపీఎస్ పాఠశాలలో మొదటి రోజు హెచ్‌ఎం వెంకట్రావ్, ఉపాధ్యాయులు ప్రభుదాస్, గౌసియా, మెప్మా ప్రతినిధులు విద్యార్థులకు పూలను అందించి స్వాగతం పలికారు.

నర్సింహులపేట: మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు హెచ్‌ఎంలు పంపిణీ చేశారు. నర్సింహులపేట నోడల్ హెచ్‌ఎం రాంమోహన్‌రావు వివిధ పాఠశాలలను సందర్శించారు.

పాఠశాలల అభివృద్ధికి సీఎం కృషి

దంతాలపల్లి: రాష్ట్రంలో ప్రభుత్వ బడుల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో తాగునీటి కోసం నిర్మించిన ట్యాంక్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కుమ్మరికుంట్ల గ్రామంతోపాటు దంతాలపల్లి, బీరిశెట్టిగూడెం గ్రామాల పాఠశాలలలో విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ గుగులోత్ రాము, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ వివేక్‌రామ్, ఎంపీఓ అప్సర్‌పాషా, ఆర్ఐ నజీముద్దీన్, మండల నోడల్ అధికారి శ్రీదేవి పాల్గొన్నారు.

కేసముద్రం: కేసముద్రం, ఇనుగుర్తి మండలాల్లోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు బుధవారం పునఃప్రారంభమయ్యాయి. విద్యార్థులకు పూలను ఇస్తూ స్వాగతం పలికారు.

మరిపెడ రూరల్: మండలంలోని గుండెపుడి జిల్లా పరిషత్ పాఠశాల పునఃప్రారంభం పురస్కరించుకొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రేవతి, ఎంపీటీసీ పులుసు రజితచిరంజీవి, గ్రామ కార్యదర్శి వెంకన్న, ఉపాధ్యాయులు సరోజ, కల్పన, దత్తప్రసాద్, రాజు, శ్రీను, మహేశ్వరి, ఉషారాణి,పవన్, ఉప్పలయ్య, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర: ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన బోధనతోపాటు సకల వసతులను రాష్ట్ర ప్రభుత్వం చేరుస్తుందని ఎంపీపీ ఎర్ర సబిత వెంకన్న అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, కొరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలల్లో పునఃప్రారంభ కార్యక్రమంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్‌లు, యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వేణుమాధవ్, మండల నోడల్ అధికారి శ్రీనివాస్, హెచ్‌ఎం సత్యనారాయణ, సీఆర్పీ నిరంజన్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రవికుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెహమాన్, శ్రీనివాస్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

కొత్తగూడ: పాఠశాల పునః ప్రారంభం వేడుకలను మండలంలోని అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. పొగుళ్లపల్లి జెడ్పీఎ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫాంలను అందజేశారు.



మహబూబాబాద్ రూరల్: వేమునూరు పాఠశాలలో విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు



కేసముద్రం: అమీనాపురం ప్రాథమిక పాఠశాలలో..



దంతాలపల్లి: పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



కురవి ప్రభుత్వ పాఠశాలలో..



చిన్నగూడూరు పాఠశాలలో..



కురవి: సీరోలు మండలం కొత్తూరు(సీ) హైస్కూల్‌లో..



గూడూరు: పాఠ్యపుస్తకాలతో విద్యార్థులు



డోర్నకల్‌లో..



మరిపెడ రూరల్: గుండెపుడి హైస్కూల్‌లో..



నెల్లికుదురు: జెడ్పీహెచ్‌ఎస్‌లో..



పెద్దవంగర: ప్రాథమిక పాఠశాలలో..



మహబూబాబాద్ రూరల్: మాధవాపురం జెడ్పీ హైస్కూల్‌లో..



నర్సింహులపేటలో..



కొత్తగూడలో..

అమ్మ ఆదర్శ పాఠశాల ప్రారంభం

గార్ల: మండలంలోని సూర్యతండా అమ్మ ఆదర్శ పాఠశాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా పాఠశాలలో ప్రభుత్వం పంపిణీ చేసిన పాఠ్య పుస్తకాలు, యూనిఫాం ఎమ్మెల్యే విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. 4ఏళ్ల క్రితం నలుగురు విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ప్రస్తుతం 30మందికి పైగా విద్యార్థుల సంఖ్యను పెంచిన హెచ్‌ఎం జుగల్ కిశోర్ సేవలు, కృషిని కొనియాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపు కోసం హెచ్‌ఎం స్వంతంగా ఇప్పటి వరకు రూ.1.50 లక్షలు ఖర్చు పెట్టి ప్రతీఏటా విద్యార్థులకు షూలు, టై బెల్ట్‌లు, కుర్చీలు, క్రీడా సామగ్రి కొనుగోలు చేసిన హెచ్‌ఎంను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఎంపీపీ నాగరాజు, జెడ్పీటీసీ ఝాన్సీలక్ష్మి, ఎంపీటీసీ మంజుల, ఎంఈఓ పూల్‌చంద్, కాంప్లెక్స్ హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఏఈ శ్రీనివాస్, వార్డు సభ్యుడు సురేష్ పాల్గొన్నారు.



గార్ల: హెచ్‌ఎంను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బయ్యారం: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద మంజూరైన 41 చెక్కులను బుధవారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడపిల్లల తల్లిదండ్రులకు ఈ పథకం ఆర్థికంగా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సాధియాసుల్తానా, ఎంపీపీ మౌనిక, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీటీసీ శైలజ, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

20 లీటర్ల గుడుంబా స్వాధీనం

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల సలార్‌తండా, జగ్యతండా, డోర్నకల్ మండలంలోని గొల్లచర్ల గ్రామాలలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించామని ఎక్సైజ్ సీఐ జి.చిరంజీవి తెలిపారు. బుధవారం ఆయన వివరాలు వెల్లడించారు. గుడుంబా రవాణా చేస్తున్న డోర్నకల్ మండలం టేకుల తండా గ్రామానికి చెందిన మాలోతు రవిని అదుపులోకి తీసుకుని, అతడి వద్ద నుంచి 20లీటర్ల గుడుంబా, ఓ ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై అశోక్, కానిస్టేబుళ్లు మురళీ మనోహర్, రాజ్‌కుమార్, దయానా పాల్గొన్నారు. గుడుంబా తయారీ అమ్మకం, రవాణా గురించి ఏదైనా సమాచారం ఉంటే 87126 59014 నంబరుకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

విద్యుదాఘాతంతో జీవాల మృతి



నెల్లికుదురు: జయ్యారంలో మృతి చెందిన ఆవు

మరిపెడ రూరల్: విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని అబ్బాయిపాలెం రెవెన్యూ పరిధిలోని అగస్తేశ్వరగుట్ట సమీపంలో చోటుచేసుకుంది. బాధిత రైతు వెంకన్న కథనం ప్రకారం.. గాలివారిగూడెం గ్రామానికి చెందిన నాగినబోయిన వెంకన్నకు చెందిన దుక్కిటెద్దులను ఈనెల 10వ తేదీన మేత కోసం ఊరి శివారుకు వెళ్లాయి. సాయంత్రం అయిన ఎద్దులు ఇంటికి రాలేదు. దీంతో బుధవారం బాధితులు ఎద్దుల కోసం వెతికారు. అబ్బాయిపాలెం గ్రామ శివారు అగస్తేశ్వర గుట్ట సమీపంలోని రావుల వెంకట్‌రెడ్డి పొలం వద్ద తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలకు అందులో ఒక ఎద్దు తగలడంతో షాక్‌గురై మృతి చెందింది. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ.80వేలు ఉంటుందన్నారు.

జయ్యారం తండాలో..

నెల్లికుదురు: మండలంలోని మునిగలవీడు శివారు జయ్యారం తండాలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో బుధవారం ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేతమేస్తు తీగకు పాడి ఆవు తాకడంతో షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. దాని విలువ రూ.60వేల ఉంటుందని బాధితురాలు గుగులోతు శాంతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.

నకిలీ విత్తనాలను అరికట్టాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

మహబూబాబాద్: నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చంద్రన్న డిమాండ్ చేశారు. ప్రగతిశీల అఖిల భారత రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించారు. ఈసందర్భంగా పాయం చంద్రన్న మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విత్తనాల కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్న షాపుల యజమానులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాత రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలను మంజూరు చేయాలన్నారు. అధిక వడ్డీలకు అప్పులు ఇస్తున్న వారిపై ఆర్‌ఆర్ చట్టం ప్రకారం చర్య తీసుకోవాలన్నారు. విత్తన కుంభకోణాలను జ్యుడిషియల్ విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో జగ్గన్న, కె.రవి, సూర్యం, వెంకటేశ్వర్లు, సత్యం, భాస్కర్ రెడ్డి, యాకయ్య, రంగయ్య, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నగదు తిరిగి చెల్లించాలి

మహబూబాబాద్: గొర్రెల కోసం చెల్లించిన నగదును తిరిగి చెల్లించాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు రాజు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ టి.సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బాబురావు, వేణు, రవి, మధు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కేసముద్రం: మండలంలోని కల్వల మోడల్ స్కూల్, కాలేజీలో 2024–25 సంవత్సరానికిగాను 6,7,8,9,10వ తరగతులకు, ఇంటర్మీడియట్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో చేరేందుకు ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శాంతికిరణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ ధ్రువీకరణ పత్రాలతో అడ్మిషన్ కమిటీని సంప్రదించాలన్నారు.

భూనిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

గార్ల: సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ కింద భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు నష్టపరిహారం వెంటనే చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ బుధవారం గార్లలో ఎమ్మెల్యే కోరం కనకయ్యకు భూనిర్వాసితులు వినతిపత్రం అందజేశారు. అదే విధంగా గార్ల సీహెచ్‌సీ ఆసుపత్రిలో రాత్రి సమయంలో డ్యూటీ డాక్టర్‌ను నియమించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాసరావు, లోకేశ్వరరావు, భూనిర్వాసితులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నెహ్రూసెంటర్: ఈనెల 23న ఇల్లెందులో జరగనున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ విజయవంతం చేయాలని తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె మధార్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కౌన్సిల్ పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, శంకర్, రవీందర్, ఏకాంబ్రం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక వైద్య సేవలు మాత్రమే అందించాలి

నెహ్రూసెంటర్: గ్రామీణ వైద్యులందరూ గ్రామాల్లో ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లలో ప్రాథమిక వైద్య సేవలను మాత్రమే అందించాలని ఆర్‌ఎంపీల యూనియన్ జిల్లా అధ్యక్షులు రవీంద్రాచారి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఆర్‌ఎంపీలు పరిధి దాటి వైద్య సేవలు చేయడ రాదని, ప్రస్తుతం జరుగుతున్న తనిఖీలు, దాడులను నివారించేందుకు నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి.నజీర్‌అహ్మద్, వీరారెడ్డి, సత్యం, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, ఏకాంతం, సర్దార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

మరిపెడ: పెన్షనర్ల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఆల్ పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సీతారాం అన్నారు. బుధవారం మరిపెడలో జరిగిన రిటైర్డ్ ఉద్యోగుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు గాదె అశోక్ రెడ్డి, వీరయ్య, వెంకటాచారి, నాగేశ్వరరావు, ప్రేమలత, వీరస్వామి, ఐద్దయ్య పాల్గొన్నారు.

రాధక్క ఆశయాలను కొనసాగిద్దాం..

నెహ్రూసెంటర్: ఇటీవల మృతి చెందిన గోదావరి లోయ ప్రతిఘటన పోరాట యోధురాలు, సీపీఐ(ఎంఎల్) సీనియర్ నాయకురాలు రాధక్క ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాధక్క చిత్రపటానికి పూలమాలవేసి బుధవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, దేవేందర్, శివ్వారపు శ్రీధర్, ఇడంపాక శ్రీశైలం, లింగన్న పాల్గొన్నారు.

దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే..

మహబూబాబాద్ రూరల్: దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 36వ వార్డు పరిధిలో గల ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బి.నీరజారెడ్డిధర్మన్న, హెచ్‌ఎం శ్యాం సుందర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉషారాణి, టీచర్లు పాల్గొన్నారు.

గిరిజన రిజర్వేషన్లు తగ్గిస్తే ఉద్యమం

కురవి: గిరిజనులకు ఉండాల్సిన 10శాతం రిజర్వేషన్లను తగ్గిస్తే ఉద్యమిస్తామని నంగరాభేరి రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమానాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సంఘం సమావేశం డీఎస్ బాలు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనులకు జనాభా ప్రతిపాదికన ప్రభుత్వం ఇచ్చిన జీఓ 33ద్వారా ఇచ్చిన 10శాతం రిజర్వేషన్లు ఉండాల్సిందేనన్నారు. విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. తండాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి అభివృద్ధికి రూ.100కోట్లు కేటాయించాలని తెలిపారు. కార్యక్రమంలో పాపావత్ గోపినాయక్, బానోత్ శ్రీనునాయక్, బాదావత్ యశ్వంత్, తేజావత్ వినోద్‌నాయక్, డి.రాజేశ్ పాల్గొన్నారు. అనంతరం సంఘం మండల అధ్యక్షుడిగా బానోత్ శ్రీనునాయక్‌ను ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న భీమానాయక్

ఫొటోగ్రాఫర్‌పై దాడిని ఖండించండి

నెహ్రూసెంటర్: యాదాద్రి జిల్లా నారాయణపూర్ మండలం పుట్టపాక గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ లింగస్వామిపై దాడిని ఖండించాలని మానుకోట ఫొటోగ్రాఫర్స్ జిల్లా కమిటీ నాయకులు కోరారు. దాడికి నిరసనగా జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో బుధవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో కమిటీ జిల్లా అధ్యక్షుడు నీలం రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు దుంపేటి లక్ష్మణ్, జిల్లా కోశాధికారి గంగుల యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి చౌగాని సుధాకర్, కోశాధికారి వెంకన్న, గోపు చంద్రశేఖర్, నిజానపల్లి రాము, రఘు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు న్యాయం చేయాలి



మహబూబాబాద్ రూరల్: తెలంగాణ కోసం పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారులు, కళాకారులకు న్యాయం చేయాలని నాటి ఉద్యమకారులు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాదులో క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిసి విన్నవించారు. టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్, టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకటనాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి వారికి సరైన గుర్తింపు కార్డులు, 250 గజాల స్థలం, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు ఇచ్చి ఆదుకునేవిధంగా సీఎంకు విన్నవించాలని వేం నరేందర్ రెడ్డిని కోరారు. కార్యక్రమంలో పుచ్చ బాలకృష్ణ, దిడుగు సుబ్బారావు, చిట్టోజు సుదర్శనచారి, కామ సంజీవరావు పాల్గొన్నారు.